కాంగ్రెస్‌కు ఓటేస్తే బీసీలు ఆగమే..!

బీసీల గొంతుక పార్లమెంటులో ఉండాల్సిందే..

బీసీ బిడ్డ కాసానిని గెలిపించుకుని తీరుతామంటున్న బీసీ సంఘాలు

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ ఆగమైపోతామని బీసీ సంఘాల నేతలు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మితే అధోగతిపాలవ్వడం ఖాయమని పేర్కొంటున్నారు. బీసీ కులాల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడంపై బీసీ సంఘాలు మండిపడుతున్నాయి. బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కే మా మద్దతు అంటూ ముక్తకంఠంతో నేతలు పేర్కొంటున్నారు. బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎంపీగా ఉంటే మన హక్కులను సాధించుకోగలుగుతామని చెబుతున్నారు. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను సైతం కలుపుకుని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని తీరుతామని స్పష్టం చేస్తున్నారు. బీసీల హక్కుల సాధనకు జీవితాన్ని ధారబోసిన కాసానికి ప్రతిఒక్కరూ అండగా నిలువాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించి రాజకీయాలకు అతీతంగా కాసాని గెలుపునకు కృషి చేస్తామని ఘంటాపథంగా చెబుతున్నారు.

- రంగారెడ్డి, మే 6 (నమస్తే తెలంగాణ)

బీసీ నేత కాసానిని గెలిపించుకుందాం

చేవెళ్ల ఎంపీగా బరిలో నిలిచిన బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటే బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. గతంలో ఎంపీలుగా ఇద్దరు నాయకులు పదవులు అనుభవించి, సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరారు. ఆ పార్టీలు బీసీలను చిన్నచూపు చూస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. *– వడ్ల విష్ణు, చందనవెల్లి(షాబాద్)*

పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపిస్తారు

చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో గత 40 ఏండ్లుగా బీసీ సమస్యలపై పోరాటం చేస్తూ, 96 బీసీ కులాలను ఏకం చేసిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. అలాంటి బీసీ నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ నుంచి చేవెళ్ల ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించడం సంతోషకరం. *– శ్రీశైలంగౌడ్, మక్తగూడ(షాబాద్)*

బీసీలందరూ ఒకేతాటిపైకి రావాలి

జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలు తమ సత్తా చాటుకునే సువర్ణావకాశం ఈ ఎన్నికల రూపంలో వచ్చింది. ఈ సందర్భంగా బీసీలందరూ ఒకే తాటిపైకి రావడం ఎంతో అవసరం. ఇన్నాళ్లు బీసీలను ఇతర పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వినియోగించుకోగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల జనరల్ స్థానంలో బీసీ అభ్యర్థి కాసానికి పార్టీ టికెట్ ఇవ్వడం మంచి నిర్ణయం.
– మేడిద రాజేందర్, నస్కల్, పరిగి మండలం

బీఆర్ఎస్‌లోనే బీసీలకు సముచిత స్థానం

బీఆర్ఎస్‌లోనే బీసీలకు సముచిత స్థానం లభిస్తుంది. రెండు జాతీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం బీసీల జపం చేస్తున్నాయి తప్ప ఏ మాత్రం ప్రేమ లేదు. ఈ ఎన్నికల్లో బీసీలకు సగం స్థానాలు కేటాయించడం ద్వారా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలపై పార్టీకి గల శ్రద్ధను ఆచరణలో చూపించారు. ఈ నేపథ్యంలో బీసీలకు న్యాయం చేయని, సముచిత స్థానం ఇవ్వని రెండు జాతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి. *– కె.బాలయ్య, ఇబ్రహీంపూర్, పరిగి మండలం*

బీసీ నాయకుడికి పట్టం కడుదాం

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుదాం. సౌమ్యుడు, ఉన్నత విలువలు కలిగిన నాయకుడిని పార్లమెంటుకు పంపిద్దాం. బీసీల సమస్యలు తెలిసిన వ్యక్తి కాసాని. బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడు. బీసీలను కూడగట్టడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి. అగర్భ శ్రీమంతులతో తలపడుతున్న బీసీ బిడ్డకు మద్దతు ఇద్దాం.
– జమాల్పూర్ సునీతా బాల్‌రాజ్, జాతీయ బీసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆగర్భ శ్రీమంతులకు బీసీ ఉద్యమ నేతకు పోటీ

ఆగర్భ శ్రీమంతులకు బీసీ ఉద్యమ నేతకు పోటీ జరుగుతున్నది. ఎన్నో సంవత్సరాల నుంచి బీసీలను ఏకం చేయడానికి కాసాని చేయని పోరాటాలు లేవు. రెండు రాష్ట్రాల్లో ఉన్న బీసీల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. మన గురించి పట్టించుకునేవారికి ఓట్లు వేయకుండా ఇతరులకు ఓట్లు వేస్తే జాతిని తాకట్టు పెట్టినట్లు అవుతుంది.
– జయప్రద, తెలంగాణ అరె కటిక సంఘం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు

బీఆర్ఎస్ వస్తేనే బీసీల సంక్షేమం

బీసీల సంక్షేమం, అభివృద్ధిని కోరే బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం. పార్లమెంట్‌లో బీసీల తరపున పోరాడేందుకు పోటీలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. ఈ ఒక్కసారి బీసీకి అవకాశం ఇద్దాం. బీసీలెవరూ అమ్ముడుపోకుండా మన జాతి బిడ్డను గెలిపించుకుందాం. కేసీఆర్‌కు కానుకగా అందిద్దాం.
– భాగ్యలక్ష్మి, శేరిలింగంపల్లి

బురిడి కొట్టించే పార్టీలకు బుద్ధి చెబుదాం

మోసపూరిత హామీలతో మరోసారి గెలువాలనుకుంటున్న కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయం. అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరించే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నాం. *– దివ్య, శేరిలింగంపల్లి*

బీసీ నేతకు టికెట్ కేటాయించడం గర్వకారణం

బీసీల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్‌ను జిల్లా ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారు. పార్టీలకు అతీతంగా బీసీలందరూ కలిసి ఆయనను గెలిపించాలి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా పనిచేసి ఎన్నో అభివృద్ధి పనులు చేయడంతోపాటు మంచి పేరు తెచ్చుకున్న నాయకుడు జ్ఞానేశ్వర్. ఎన్నికల్లో బీఆర్ఎస్ 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించడం సంతోషకరం. *– శేఖర్, అత్తాపూర్*

కాసాని గెలుపు పక్కా..

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు పక్కా. బీసీ యువకులందరూ గత 20 రోజులుగా ఇంటింటికీ తిరిగి బీసీల మద్దతు కూడగడుతున్నాం. పార్టీలకతీతంగా ఆయనను గెలిపించుకుంటాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఒక్కసారి ఆలోచించి కాసానిని భారీ మెజార్టీతో గెలిపిస్తే బీసీల సమస్యలపై లోక్‌సభలో పోరాటం చేస్తారు. *– మణికంఠ, హైదర్‌గూడ*

బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేదిలేదు.
– మల్లికార్జున్, వికారాబాద్

బీసీల ఓట్లే అధికం

బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతూ రాజకీయాల్లో అవకాశం కల్పించడంలేదు. బీసీల ఓట్లే అధికంగా ఉన్నాయి. బీసీల ఓట్లతో ఎంతో మంది రాజ్యాధికారం చేపట్టారు. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. రాజ్యాధికారం కోసం బరిలో నిలుచున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది.
– మల్లికార్జున్, వికారాబాద్

బీసీలంతా ఏకతాటిపైకి..

ఈ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చారు. మా ఓటు మేమే వేసుకుంటాం. కాసాని 96 కులాల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే నాయకుడు. మా బలమేంటో అర్థమయ్యేలా చేసి చూపిస్తాం. బీసీ హక్కుల కోసం పాటుపడే నాయకుడు బీసీ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం.
– లక్ష్మప్ప ముదిరాజ్, గౌతాపూర్, తాండూరు

కేసీఆర్ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం. గ్రామాల్లో కేసీఆర్ నాయకత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసేందుకు ఓటర్లు నిర్ణయించుకున్నారు. ప్రజా సమస్యలపై పూర్తిగా పట్టున్న నాయకుడు కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చి ఆ వర్గాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నది. ఈసారి బీసీని గెలిపించుకోకపోతే వచ్చేసారి బీసీలకు ఏ పార్టీ టికెట్టు ఇవ్వదు.
– నవీన్‌కుమార్, తాండూరు

కాసానికి భారీ మెజార్టీ ఖాయం

- **బండ్లగూడ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లలో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం**

బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్

బండ్లగూడ, మే 6: కారు గుర్తుకు ఓటు వేసి వేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మైఖేల్‌కాలనీ, సంధ్యనగర్‌కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న ఆయనను గెలిపిస్తే లోక్‌సభ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వివరించారు. కార్యక్రమంలో బీజేఎంసీ అధ్యక్షుడు అంతారం నరేశ్, సురేశ్‌గౌడ్, రత్నం, పాండు, రాజు, ఓంప్రకాశ్, వెంకటేశ్, సాము లేట్‌రాజు, రవి, షానవాజ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మైఖేల్‌కాలనీలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బూత్ కమిటీ సభ్యులంతా కష్టపడి పని చేయాలి

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బూత్ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సభ్యులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపుకోసం కష్టపడి పని చేయాలని కోరారు. సమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పార్టీ యువజన నాయకుడు రఘుయాదవ్, గుమ్మడి కుమార్, రాఘవేందర్, రాముయాదవ్, కాశీగారి యాదగిరి, సూర్యం,వెంకటేశ్, సుధాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

9న కుల సంఘాలతో సమావేశం..

కాసానికి అన్నివర్గాలు తమ పూర్తి సహకారం అందిస్తున్నారని, తమ మద్దతు సంపూర్ణంగా బీఆర్ఎస్ అభ్యర్థికేనని ప్రజలు ప్రకటిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని వివిధ కుల సంఘాల సభ్యులతో ఈనెల 9 మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గాకన్వెన్షన్ హాల్‌లో సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ హాజరై దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.

పద్మారావుగౌడ్‌కు పెరుగుతున్న మద్దతు

- **కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి**

బంజారాహిల్స్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత విప్లవ్‌కుమార్, కార్యకర్తలు

బంజారాహిల్స్,మే 6: ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు రోజురోజుకూ మద్దతు పెరుగుతోందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని దేవరకొండబస్తీ. వెంకటేశ్వరనగర్‌లకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు సోమవారం కార్పొరేటర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్పొరేటర్ కవితారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అండగా నిలబడిన పద్మారావు గౌడ్‌ను ఎంపీగా గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ డివిజన్‌లో..

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని రోడ్ నం.46 అంబేద్కర్‌నగర్, ఫిలింనగర్ బస్తీలకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ గులాబీ కండువా కప్పి స్వాగతం పలికారు.

బంజారాహిల్స్‌లో...

సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బంజారాహిల్స్ డివిజన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నేత కె.విప్లవ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్ బీటీనగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 11లోని ఉదయ్‌నగర్, అంబేద్కర్‌నగర్ బస్తీల్లో ఎన్నికల ప్రచారానికి ఓటర్ల నుంచి మంచి స్పందన లభించింది.

కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..

హిమాయత్‌నగర్: కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దొందూ దొందేనని, ఆ పార్టీల నాయకుల మాయమాటలను నమ్మి ప్రజలు మోసపోద్దని మాజీ కార్పొరేటర్ జె.హేమలతయాదవ్ అన్నారు. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ నేత జె.బాబుయాదవ్‌తో కలిసి సోమవారం హిమాయత్‌నగర్ వీధి నంబర్ 8 నుంచి 15 వరకు ఇంటింటికీ కరపత్రాలను అందజేసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కృష్ణయాదవ్, ఐలమ్మ, ఫసీయుద్దీన్, బాబు, సయ్యద్ బిన్ ఖార్వస్, సయ్యద్ పాల్గొన్నారు.

బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో..

బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలతో వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

ఎర్రగడ్డ : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సూచన మేరకు బోరబండలోని సాయిబాబానగర్, వీకర్‌సెక్షన్, సైట్-1 కాలనీ, పెద్దమ్మనగర్, సైట్-3, వినాయకరావునగర్‌లలో ప్రచారానికి మంచి స్పందన లభించింది. సాయిబాబానగర్‌లో మతాలకు అతీతంగా స్థానికులందరూ పజ్జన్నకు మద్దతు పలికారు. సాయిబాబానగర్ అధ్యక్షుడు రమేశ్‌నాయక్, మధుసూదన్, వెంకటేశ్వర్‌రావు, నవీన్‌నాయక్, నాగిరెడ్డి, వెంకటాద్రి, ప్రేమ్, జేసీబీ రాజు, యాదగిరి పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సాయిబాబానగర్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న రమేశ్‌నాయక్ తదితరులు

రాహుల్‌గాంధీపై ఈసీ చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే

ఖైరతాబాద్, మే 6: రాజ్యాంగం మారుస్తారంటూ.. రిజర్వేషన్లు ఎత్తివేస్తారంటూ ప్రధాని మోదీపై అసత్యపు ఆరోపణలు చేస్తున్న ఏఐసీసీ నేత రాహుల్ గాంధీపై ఈసీ చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వర్‌రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్లు ఇంకా పెంచుతామన్నారు. సోలార్ విద్యుత్ ద్వారా 20లక్షల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. ప్రధాని ఆవాస్ యోజన ద్వారా 30 కోట్ల మందికి గృహాలు, 60 కోట్ల మంది ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీజేపీ మతపరమైన రిజర్వేషన్లు ఎత్తివేస్తామన్నదని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నదని గుర్తు చేశారు. కాని వక్రీకరించి ప్రతిపక్షాలు అసత్యపు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ మిత్రపక్షాలను గెలిపించాలని, విజయవాడ నుంచి పోటీ చేస్తున్న పేరం శివనాగేశ్వరరావు, వరంగల్ నుంచి పోటీ చేస్తున్న పసుల రవికుమార్‌ను గెలిపించాలన్నారు. సమావేశంలో ఆర్పీ ప్రధాన కార్యదర్శి రత్నప్రసాద్, ఉపాధ్యక్షులు గోరఖ్‌సింగ్, ఎస్.శ్రీధర్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మద్యం కోసం వెళితే.. సెల్‌ఫోన్ పోయింది..

ఖైరతాబాద్, మే 6: మద్యం కోసం దుకాణం వెళ్లిన ఓ వ్యక్తి సెల్‌ఫోన్ మాయమైంది. పంజాగుట్ట పోలీసుల వివరాల ప్రకారం.. సోమాజిగూడలోని బీఎస్ మక్తాకు చెందిన ధనేంద్ర కార్మికుడు. మద్యం తెచ్చుకునేందుకు యశోద హాస్పిటల్ రోడ్‌లోని ఓ వైన్ షాప్‌కు వెళ్లాడు. మద్యం తీసుకుని ఆటో ఎక్కి నెక్లెస్‌రోడ్ రైల్వే స్టేషన్ చౌరస్తా వద్ద దిగాడు. ఇంటికి వెళ్లి జేబులో చూడగా సెల్‌ఫోన్ కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోడ్రైవర్లను మోసం చేసిన కాంగ్రెస్

సమావేశంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, మే 6: ఆటోడ్రైవర్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని వారి బతుకులను రోడ్డుపాలు చేసిందని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం శంషాబాద్ పట్టణంలోని వైఎన్ఆర్ గార్డన్‌లో భారతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో డ్రైవర్లు, లైట్ వెయిట్ మోటర్ వెహికల్ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ.. ఆటోడ్రైవర్లను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డ్రైవర్లను రోడ్డుపాలు చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో తగ్గిన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఎంపీగా గెలిచిన వెంటనే ఆటో డ్రైవర్లకు తగ్గిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్,రాష్ట్ర అధ్యక్షుడు నందకిశోర్, ఎండీ సయ్యద్, హీబీబ్, పెంటయ్య, నర్సింహగౌడ్, రవికుమార్, జంగయ్య, వీరస్వామి, కృష్ణ, శ్రీను, రంజిత్, లడ్డు, జగదీశ్, శివ, సురేశ్, మాణిక్, ప్రవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

మల్లేశ్‌కు కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న కిషన్‌రెడ్డి

హిమాయత్‌నగర్, మే 6 : హిమాయత్‌నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మల్లేశ్ బీజేపీలో చేరారు. గత ఏడాది బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన ఆయన సోమవారం తిరిగి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి బీజేపీ కండువా కప్పి మల్లేశ్‌ను పార్టీలోకి ఆహ్వానించారు.

ఎన్నికలకు ఓటింగ్ యంత్రాలు సిద్ధం

జూబ్లీహిల్స్, మే 6: లోక్‌సభ ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. సోమవారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషిన్ల (ఈవీఎం) కమిషనింగ్ ప్రక్రియను అధికారులు పూర్తిచేశారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 329 పోలింగ్ బూత్‌లకు గానూ 1234 ఈవీఎంలను అధికారులు సిద్ధం చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు 411 కంట్రోల్ యూనిట్లు, 460 వీవీ ప్యాట్‌లు, 411 బ్యాలెట్ యూనిట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆయా ఓటింగ్ యంత్రాల్లో బ్యాటరీ ఏర్పాట్లు, పేపర్ రోల్స్‌తో సింబల్ లోడింగ్ ప్రక్రియను చేపట్టారు. సికింద్రాబాద్ లోక్‌సభ రిటర్నింగ్ అధికారి, హైదరాబాద్ అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యవేక్షణలో ప్రక్రియ చేపట్టారు. కార్యక్రమంలో ఏఈఆర్వోలు దశరథ్ సింగ్‌రాథోడ్, నయాముద్దీన్, సేవా ఇస్లావత్, అధికారులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ విజేతలు వీరే..

ఖైరతాబాద్, మే 6: జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో బాస్కెట్ బాల్ అంశంలో స్పోర్ట్స్ క్విజ్ నిర్వహించారు. మొదటి బహుమతి హర్షిత్, కనుషిక అగర్వాల్ టీం అందుకోగా, రన్నరప్‌గా సూరజ్, ఆయూష్, మూడో స్థానంలో రిషవ్, లెహర్ నిలిచారు. వీరికి జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం డైరెక్టర్ ఆది లక్ష్మి, ఇన్‌స్ట్రక్టర్ మాధవిలత బహుమతులను ప్రదానం చేశారు.

ఈవీఎం, వీవీ ప్యాట్ కమిషనింగ్ పనుల పరిశీలన

సికింద్రాబాద్, మే 6: సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో జరుగుతున్న ఈవీఎం, వీవీ ప్యాట్ కమిషనింగ్ పనులను సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎస్.ఎల్లారెడ్డి, డి.సుభాష్‌రావు పరిధిలో కొనసాగుతున్న సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఈవీఎంఐ మిషన్‌ల కమిషనింగ్ పనితీరును ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని డీఆర్‌సీ సెంటర్ ఉస్మానియా యూనివర్సిటీలోని ప్రొఫెసర్ జి.రామిరెడ్డి డిప్టోన్స్ ఎడ్యూకేషన్ సెంటర్‌లో కొనసాగుతున్న ఈవీఎం, వీవీపాట్ కమిషనింగ్ తీరు తెన్నులను ఆర్ఓ పరిశీలించారు. అనంతరం ఈవీఎం, వీవీ ప్యాట్‌ల స్ట్రాంగ్ రూమ్‌లను ఆర్ఓ పరిశీలించారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన హోమ్ ఓటింగ్

జూబ్లీహిల్స్, మే 6: జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. జూబ్లీహిల్స్‌లో 2 రోజులపాటు నిర్వహించిన ఓటింగ్‌లో 90 మంది ఇంటివద్దే ఓటేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 2187 మంది సీనియర్ సిటిజన్లు, 1818 మంది పీడబ్ల్యూడీ ఓటర్లుండగా 97 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 90మంది దరఖాస్తులను ఆమోదించిన ఎన్నికల అధికారులు 4, 6 తేదీల్లో ఆయా ఓటర్లకు పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. సోమవారం ఏఆర్వోలు దశరథ్ సింగ్‌రాథోడ్, నయాముద్దీన్, సేవా ఇస్లావత్ ఆధ్వర్యంలో ఎ